
మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## ఆధునిక వసతులతో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాం

**పటాన్‌చెరు, జనవరి 30,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక వసతులతో కూడిన భవనాలు నిర్మిస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం రామేశ్వరం బండ గ్రామంలో 1కోటి20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం 60లక్షల రుపాయలతో వీకర్ సెక్షన్ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయం లో మన ఊరు-మన బడి ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. సరిపడా సిబ్బంది, ఆధునిక వసతులు కల్పిస్తున్న నిర్దేశించిన లక్ష్యానికి అనుగునంగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తల్లితండ్రులు సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సుప్రజా వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచి ధరణి, అంతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు అంతిరెడ్డి, దశరథరెడ్డి, వెంకట్‌రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**పెద్దశంకరంపేట, జనవరి 30 ప్రభాతవార్త:** గ్రామస్థాయి నుంచి బారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కీషి చేయాలని జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జి, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పెద్దశంకరంపేటలోని బారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండలస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను గ్రామాలలో ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంటుపై బారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ప్రభారి బద్ధం మహిపాల్‌రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్, నారాయణ ఖేడ్ బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాద సంగప్ప, నాయకులు రజనీకాంత్, పట్నం మాణిక్యం, మండల నాయకులు శ్రావణ్‌కుమార్, బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో చివరి గ్రామసభ


మాట్లాడుతున్న సర్పంచి రాజిరెడ్డి

**చిన్నశంకరంపేట, జనవరి 30,ప్రభాతవార్త:**పట్టణంలో సర్పంచి రాజిరెడ్డి అధ్యక్షతన మంగళవారం గ్రామసభను నిర్వహించారు. వార్డు సభ్యులతో ఇదే చివరి సమావేశమని, పట్టణంలో చేసిన అభివృద్ధి పనులపై గ్రామస్తులకు ఆయన వివరించారు. గ్రామ పంచాయతీ నిధులతో దుకాణాల సముదాయం నిర్మించామని, వాటితో ప్రతి సంవత్సరం పంచాయతీకి నిధులు చేకూరుతున్నాయన్నారు. పట్టణ ప్రధాన వీదిలో సోమేశ్వరాలయం కమాన్‌ను నిర్మించి ఆలయ ప్రతిష్టను పెంచినట్లు ఆయన వివరించారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించాలి : ఆర్డీవో


రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్

**పెద్దశంకరంపేట, జనవరి 30 ప్రభాతవార్త:** పట్టణ శివారులోని సర్వే నెంబర్ 1, 258, 238 లలోని ప్రభుత్వ స్థలాలను మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, డీపీవో సాయిబాబాలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గతంలో సర్వే నెంబర్ 1లో సర్వే చేసిన మ్యాప్ ప్రకారం అందులో మోడల్ స్కూల్ వద్ద ఆక్రమణ జరిగితే వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయన్న ఫిర్యాదు మేరకు ఈ స్థలాలను పరిశీలించామన్నారు. జీవో నెంబర్ 58, 59లలో నకిలీ సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటిని తిరిగి వెరిఫికేషన్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించాఉ. ప్రభుత్వ స్థలాలను, ఆక్రమించిన భూములను వెంటనే రికవరీ చేయాలని ప్రజలు అధికారులకు విన్నవించుకున్నారు.కార్యక్రమంలో తహాశీల్దార్ గ్రేసిబాయి, ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా, సర్పంచి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధు, నాయకులు ఆర్ఎన్. సంతోష్‌కుమార్, రాజేందర్ గౌడ్, దాచ సంగమేశ్వర్, దేవేందర్, సంగప్ప, మాణిక్య, గంగారెడ్డి, మల్లొండ చంద్రశేఖర్, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యా, వైజ్ఞానిక సదస్సును విజయవంతం చేయండి

**రామాయంపేట, జనవరి 30, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4వ తేదీన జరిగే విద్యా సదస్సును విజయవంతంచేయాలని టిపిటిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సంగయ్య, వెంకట్రాం రెడ్డిలు ఒక ప్రకటనలో వెల్లడించారు. రామాయంపేట, నిజాంపేట మండలలోని వివిధ పాఠశాలలో పాల్గొని, విద్యా, వైజ్ఞానిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అలాగే ఫిబ్రవరి 11,12 తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర ద్వితీయ మహాసభలలో ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఈసందర్బంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామాయంపేట మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రమేష్, మల్లేశం, నిజాంపేట అధ్యక్షులు కిరన్, జిల్లా కౌన్సిలర్స్ సురేందర్, శ్రీనివాస, యాదగిరి, నాయకులు యాదగిరి, శశిధర్‌లు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# అభివృద్ధిలో ఆదర్శం ఏదుల్లాపూర్ గ్రామ పంచాయతీ

### ఎమ్మెల్యే సునీతారెడ్డి

**శివ్వంపేట, జనవరి 30 ప్రభాతవార్త:**
అభివృద్ధిలో అగ్రగామిగా శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామ పంచాయతీ నిలువడం అభినందనీయమని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఏదుల్లాపూర్ గ్రామంలో 25 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను, 3 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను, 5 లక్షలతో ఏర్పాటు చేసిన పార్క్‌ను,1 లక్షా 80 వేలతో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను, 1 లక్షా 50 వేలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను, 4 లక్షల తో గ్రామంలోని వివిధ వాడల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే సునితా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సర్పంచి కీర్తన హనుమంత రావుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి సర్పంచి స్వశక్తితో ఏర్పాటు


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే,సర్పంచ్

చేసిన గాంధీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలను కూడా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా ఏదుల్లాపూర్ సర్పంచి ప్రజలతో మమేకమై గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం సంతోషకరమన్నారు. గ్రామ ప్రజల్లో మంచి గుర్తింపు పొందటం శుభ పరిణామమన్నారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రరెడ్డి మాట్లాడుతూ ఏదుల్లాపూర్ గ్రామ పంచాయతీకి తన హయాంలో కూడా పూర్తి సహాయ సహకారాలు అందించానని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరి కృష్ణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, తహశీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపీడీవో భారతి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచి పాండురంగం, మాజీ సర్పంచులు సునందరెడ్డి, కల్లూరి వెంకటేస్, బీసీ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంతోష్‌కుమార్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, నాయకులు చింత స్వామి, యాదాగౌడ్, లాయక్, వాకిటి హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

## రసూలాబాద్‌లో ఘనంగా స్వయం పరిపాలన

**కొమురవెల్లి, జనవరి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రసూలాబాద్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా యనమల హరీష్ విద్యార్థుల సామర్థ్యాలను, కుతూహలాన్ని నైపుణ్యాలను బట్టి విద్యార్థులను ఎంపిక చేశారు. డీఈవోగా ఏ.స ంజన. హెచ్ఎంగా పి.వర్షినిలు వ్యవహరించారు. సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ పాల్గొని విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్.అశోక్, సిఆర్పి దేవమ్మ, రాజు, సంతోష్, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు సన్మానం


పదవి కాలం పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త :** సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీ కాలం ముగియడంతో సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ రవీందర్‌గౌడ్, పాలకవర్గంను రెడ్డి సంఘం సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ఐదేళ్ల పదవీకాలంలో గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి ఎంతగానో సహకరించారని తెలిపారు. అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో గ్రామాన్ని మరింత అభివృద్ధి పర్చడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, రెడ్డిసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన

**గజ్వేల్ టౌన్, జనవరి 30 (ప్రభాతవార్త):** జాతీయ కుష్టువ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ మామిడి విద్యారాణి శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీగిరిపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్, గజ్వేల్ సబ్‌సెంటర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణవేణి, ఏఎన్ఎం సరస్వతి, ఆశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

### బిఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు గుగులోతు తిరుపతినాయక్

**హుస్నాబాద్, జనవరి 30,ప్రభాతవార్త :** బంజారుల ఆరాధ్యదైవం అయిన శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ ఎస్టి సెల్ రాష్ట్ర నాయకులు గుగులోతు తిరుపతినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం హుస్నాబాద్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గత 10ఏండ్లుగా తమ ఆరాధ్యదైవాన్ని గౌరవించి సంస్కృతి సాంప్రదాయాలను గురిస్తూ ఒక్కో జిల్లాకు కోటి రూపాయలు కేటాయిస్తూ సాంప్రదాయాలను పరిరక్షించే విధంగా సేవాలాల్ జయంతి అధికారికంగా నిర్వహించిందని గుర్తు చేశారు.వచ్చే నెల15వ తేదీన జరిగే సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ నాయకులు గుగులోతు రాజునాయక్, కృష్ణనాయక్, మాలోతు సత్యం నాయక్, వీరన్ననాయక్, తిరుపతినాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తిరుపతి నాయక్


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

## కుక్క కాటు ప్రమాదకరం : మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్ టౌన్, జనవరి 30 (ప్రభాతవార్త):** కుక్క కాటు ప్రమాదకరమని, నిర్లక్ష్యం చేయవద్దని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌బాబులు పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుక్క కరిచిన వెంటనే సబ్బు లేదా సర్ఫ్‌తో శుభ్రం చేయాలని, కుక్క కాటు తర్వాత నాలుగు సార్లు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ చేయించుకోవాలని సూచించారు. కుక్క కరిచిన పది రోజుల తర్వాత యాంటీ రేబిస్ జనరేట్ అవుతాయని, కుక్కకాటుతో ఎలాంటి ప్రత్యేక ఆహార నియమాలు ఉండవని, సాధారణ ఆహారం తీసుకోవచ్చని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం చేస్తే మెదడుపై ప్రభావం చూపుతుందని, ఫిట్స్ వస్తాయని, కాళ్ళు చేతులు వణుకుతాయని, పిచ్చిపిచ్చిగా మాట్లాడవచ్చని, కోమాలోకి వెళ్ళవచ్చని, పక్షవాతం రావచ్చని అన్నారు. కొందరికి వారంరోజుల్లో జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, గొంతునొప్పి కలుగుతుందన్నారు. క్యాన్సర్, డయాబెటిస్, షుగర్ తదితర వ్యాధులు ఉన్న వాళ్ళకు కుక్క కరిస్తే ఐదవ డోస్ 20వ రోజు వేసుకోవాల్సి వుంటుందని చెప్పారు. కుక్కకాటుకు చికిత్స తప్పనిసరి కాగా ఎలాంటి అపోహలు వద్దని, 10 నుండి 90 రోజుల వరకు లక్షణాలు కనిపిస్తాయన్నారు. అలాగే కరిచిన కుక్కను 10 రోజుల వరకు పరీక్షించాలని, భయపడటం, అరవటం, కరవడం వంటి లక్షణాలు కుక్కలో కనిపించే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంట్లోని పెంపుడు కుక్క అయితే మాత్రం యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని, కుక్క కాటుతో ఆందోళన చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరమని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వంటేరు గోపాల్‌రెడ్డి, శీర్ల శ్యామల మల్లేష్‌యాదవ్, ప్రిన్సిపాల్ అనురాధ, పశు వైద్యాధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

## చోరీ చేస్తూ పట్టుబడిన దొంగలు


నిందితులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

**హుస్నాబాద్, జనవరి 30,ప్రభాతవార్త :** పట్టణ శివారులోని డబుల్ బెడ్ రూంలవద్ద అనుమానాస్పదంగా తీరుగుతున్న ఇద్దరు వ్యక్తులను మంగళవారం స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.ఇదిలా ఉండగా ఆరు నెలలుగా వ్యవసాయ పొలాల వద్ద మోటర్లు,మోటరు వైర్లు,స్టాటర్లు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెల్తున్న విషయం తెలిసిందే.విషయంలో రైతులు దొంగల కోసం బావుల వద్ద కావలి కాయగా మోటరు వైర్లను దొంగిలిస్తూ కంటబడిన నలుగురిని పట్టుకునే ప్రయత్నం చేయగా అందులో ఇద్దరు పరారీలో ఉండగా దొరికిన ఇద్దరిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

## గుడుంబా తయారీకి బెల్లం సరఫరా చేస్తే కఠిన చర్యలు

### ఎక్సైజ్ సిఐ పవన్‌కుమార్

**హుస్నాబాద్, జనవరి 30,ప్రభాతవార్త :** హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో గుడుంబా తయారు చేసినా, బెల్లం సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పవన్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం గుడుంబా తయారీకి బెల్లం తరలిస్తున్న అక్కన్నపేట మండలం జనగామ గ్రామానికి చెందిన వ్యక్తి పై కేసు నమోదు చేసి హుస్నాబాద్ తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు.తమ స్టేషన్ పరిధిలో వ్యాపారులు మేడారం జాతరకు భక్తులకు అమ్మేటు వంటి బెల్లం విక్రయాల రోజువారీ వివరాలు స్టేషన్‌లో అందజేయాలని నోటీసులు అందించామన్నారు. ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.


తమశీల్దార్ ముందు బైండోవర్ చేసిన ఎక్సైజ్ అధికారులు



అక్రమ నిర్మాణాలను జెసిబిల సహాయంతో కూల్చివేస్తున్న దృశ్యం

## అక్రమ నిర్మాణాలపై కొరడా

**పటాన్‌చెరు, జనవరి 30,ప్రభాతవార్త:** జిన్నారం మండలం కాజిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 181 ప్రభుత్వములో అక్రమంగా కట్టిన కట్టడాలను మంగళవారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ్ జెసిబిల సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టిన కబ్జాలకు యత్నించిన ఈ నిర్మాణాలను కూల్చివేయడమే గాక, సంబంధిత అక్రమార్కులపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి ఘన నివాళులు


గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నర్సాపూర్,జనవరి 30, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీజీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం, రాష్ట్ర గెజిటెడ్ హెచ్ఎం సంఘం గౌరవ అధ్యక్షులు గుండం మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని ఎల్లంకి జూనియర్, డిగ్రీ కళాశాలలో మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాందీజీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్లంకీ జూనియర్, డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ అశోక్‌కుమార్, అధ్యాపకులు రాజు,సోమలింగం,ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

**జిన్నారంలో...**

**పటాన్‌చెరు, జనవరి 30,ప్రభాతవార్త:** జిన్నారంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీవర్ధంతిని పురస్కరించుకొని ఎంపీపీ రవీందర్‌గౌడ్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీ దేశానికి అందించిన త్యాగాలను సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుపరిడెండెంట్ రాములు, సుధీర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్,యువ నాయకులు కొరబోయిన నరేష్, కోటేషగౌడ్, సామాజిక సంఘ సేవకురాలు నీలం, లత,ప్రవీణ్,స్వామి, మల్లేష్, యాదవ్,ప్రియాంక, నరేష్ చారి, అనిల్,సురేష్ అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో...**


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్ టౌన్, జనవరి 30 (ప్రభాతవార్త):** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గజ్వేల్‌లోని కోర్టు వద్ద గల గాంధీ విగ్రహానికి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు మహాత్మాగాంధీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, అత్తెల్లి శ్రీనివాస్, కబడ్డీ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, కొండపోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, శివ కుమార్, కృష్ణమూర్తి, ఉమేష్, సిద్దేశ్వర్, ప్రవీణ్, వెంకటేష్, విష్ణు పాల్గొన్నారు.

### నర్సాపూర్‌లో ఉచిత మగ్గం

## అల్లికల శిక్షణ కేంద్రం ఏర్పాటు

**నర్సాపూర్,జనవరి 30, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలో బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం అల్లికల శిక్షణ కేంద్రం ను ఏర్పాటు చేస్తున్నట్లు బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డి నేటర్ బి.సత్తయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్ల గ్రామీణ మరియు ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ సహకారంతో బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో ఈ మగ్గం అల్లికల శిక్షణ కేంద్రం ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.నర్సాపూర్ లోని మార్కెట్ రోడ్డులో గల హనుమాన్ ఆలయం ముందర గల ఒక భవనంలో ఈ కేంద్రంను ఏర్పాటు చేశామన్నారు. అదేవిదంగా ఈ శిక్షణకు 18 సంవత్సరాల వయస్సు నుండి 45 సంవత్సరాల వయసు గల మహిళలు అర్హులని తెలిపారు. ఈ శిక్షణ కాలం 45 రోజులు వరకు ఉండగా ఉచితంగా మగ్గం, అల్లికలు నేర్పించడం జరుగుతుందన్నారు. కాగా ఈ శిక్షణ కేంద్రం ను ఫిబ్రవరి 2 వ తేదీ రోజు ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.ఈ శిక్షణలో ఉచిత బోజనవసతి ఉంటుందని పేర్కొంటు ఆసక్తి గల వారు మిగతా వివరాల కోసం ఫోన్ నెంబర్ 9949104515 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సత్తయ్య తెలిపారు.

# భవన నిర్మాణ రంగాల కార్మికులకు తీరని అన్యాయం

### బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం

సిద్దిపేట రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :
భవన నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమానికి 1996లో తీసుకవచ్చిన చట్టాలని పటిష్టంగా అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బిఎన్ఆర్‌కేఎస్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు గత ప్రభుత్వం సభ్యత్వ రూపకంగా వస్తున్న వేల కోట్ల రూపాయలు, ప్రభుత్వ భవనాలుపై వస్తున్న 1 శాతం సేస్సు వేల కోట్ల రూపాయాలు కార్మిక సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా వేల కోట్ల రూపాయాలు దుర్వినియోగం చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 యేండ్ల కాలంలో వెల్ఫేర్ బోర్డుకి చైర్మన్‌ను నియమించలేదన్నారు. అర కొర పథకాలతో గత ప్రభుత్వం కార్మికుల పొట్టకొట్టిందన్నారు. గత ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయన్న అశ భావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలను



మాట్లాడుతున్న చంద్రం

రెండింతలు అమలు చేయాలన్నారు. మీ సేవ నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంక్షేమ పథకాల దరఖాస్తును రద్దు చేయాలన్నారు. నిజమైన కార్మికులను గుర్తించి రూ.10లక్షల వరకు పని ముట్ల మీద రుణ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించడంతో పాటు వెల్ఫేర్ బోర్డుకు భవన నిర్మాణ కార్మికుడినే చైర్మన్‌గా నియమించాలన్నారు. సమావేశంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE JUDGE, II ADDITIONAL FAMILY COURT JUDGE, KALPATARU COMPLEX, C. C. C., AT: HYDERABAD**
**M. P. No. 1188 of 2022**
**IN**
**M. C. No. 25 of 2014**
Between:
**Smt. S. Jaya Lakshmi and another**
**...Petitioners / Petitioners**
and
**Srinivas**
**...Respondent / Respondent**
**NOTICE**
To
**SRINIVAS, S/o. Anjaiah,**
Aged 30 years,Occ: Private Service, R/o. H. No. 13-172, Sri Shirdi Sai Colony, Bheeramguda, R C Puram, Patancheru, Medak Dist.
Please take notice that the Petitioners/Petitioners have filed the above M. P. case against you (Respondent/Respondent) for arrears of maintenance amount of **Rs. 3,80,000/-**, and the above case is posted on **16-02-2024** for your appearance in the above case, hence you are hereby directed to appear before the above Hon'ble court on **16-02-2024, at 10.30 a.m.** either in person or through Advocate, failing which the matter will be decided in your absence as per law. Hence this Notice
// BY THE ORDER OF THE HON'BLE COURT//
**Sd/- M/s. G.JAGADISHWAR RAO, P. SHIVA KUMAR DAS**
**Advocate's**
Off: 27, Balajinagar, Gudimalkapur, Mehdipatnam, Hyderabad-26, T.S.

# నియోజకవర్గంలోని ప్రతి పల్లె అభివృద్ధికి ప్రతీక : ఎమ్మెల్యే

**అమీన్‌పూర్, జనవరి 30 ప్రభాతవార్త:** దశాబ్ధికాలంలో పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకంగా తీర్చి దిద్దడంతో పాటు పార్టీలకు అతీతంగా అన్ని గ్రామ పంచాయతీలకు సమానంగా నిధులు కేటాయించామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం అమీన్‌పూర్ మండల పరిధిలోని పటేల్‌గూడ, కిష్టారెడ్డిపేట, ఐలాపూర్, గండిగూడెం, దాయార, వడక్‌పల్లి గ్రామాల్లో 5.50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీరోడ్లు, కమ్యూనిటీహాల్లు, యూజీడీలను ప్రారంభించారు. రూ. 25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఐలాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి వేలాది రూపాయల నిధులు కేటాయించడంతో పాటు ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పెండింగ్ పనులు పూర్తి చేయ దానికి నిధులు విడుదల చేయలని ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సునిత సత్యనారాయణ, పంచాయితీరాజ్ డీఈ సురేష్, ఆయాగ్రామాల సర్పంచులు మల్లేష్, నితీష శ్రీకాంత్, పట్నం నర్సమ్మ, భాస్కర్‌గౌడ్, లలిత, మల్లేష్, కృష్ణ, రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

**శివ్వంపేట, జనవరి 30 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం శివ్వంపేట మండల పరిషత్ ప్రత్యేక సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు అందించిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని, ఇది వరకు పదవిలో ఉన్న సర్పంచులు వారు అందించిన సేవలను ప్రజలు ఎప్పుడూ మరచిపోలేరన్నారు. ప్రస్తుతం అన్ని గ్రామాలోనూ అధికారులు అందుబాటులో ఉంటూ సత్వర సేవలు అందిస్తారని చెప్పారు. మండలంలో ఎటువంటి భూసమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత తహసీల్దార్‌పై ఉందన్నారు. జిల్లాలో శివ్వంపేట మండలానికి గుర్తింపు రావడం గొప్ప విషయమని, అదేవిధంగా ఉత్తమ ఎంపీపీగా కల్లూరి హరికృష్ణ పేరును గుర్తిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం గొప్ప విషయమని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అభినందించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించి, సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, తహశీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపీడీవో భారతి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, మండల విద్యాధికారి కె. బుచ్చానాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



మోర్గి మోడల్ పాఠశాలలో గాంధీజీ వర్ధంతి వేడుకల దృశ్యం

## మోర్గి మోడల్ పాఠశాలలో గాంధీ వర్ధంతి వేడుకలు

**నాగల్‌గిద్ద, జనవరి 30, ప్రభాతవార్త:** మోర్గి గ్రామంలోని మోడల్ పాఠశాలలో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజి సమాజానికి అందచేసిన సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర కలకమని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు కింద పడి చిన్నారి మృతి

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి30 ప్రభాతవార్త:** స్కూల్ బస్సు కింద పడి ఆరేళ్ల చిన్నారి మృతి చెందిన సంఘటన మెదక్ పట్టణంలోని తారకరామ్‌నగర్ కాలనీలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పట్టణంలోని తారకరామ్‌నగర్ కాలనీకి చెందిన నవీన, భిక్షపతి దంపతుల కుమార్తె అనుశ్రీ (6) పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతోంది. మంగళవారం రోజులాగే పాఠశాలకు బస్సులో వెళ్లిన చిన్నారి అనుశ్రీ సాయంత్రం బస్సులోనే ఇంటికి వచ్చింది. బస్సు దిగి ఇంటికి వెళ్లే క్రమంలో బస్సు వెనక టైర్ కింద పడి మృతి చెందింది. ఇది ఎవరూ గమనించలేదు. చిన్నారి అనుశ్రీ పై నుండి బస్సు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అనుశ్రీ మృతదేహం వద్ద కుటుంబీకుల రోధనలతో అందరూ కన్నీళ్లు పెట్టుకున్నారు. పట్టణ పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబీకులు






చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**వెల్దుర్తి, జనవరి30 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో మంగళవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ముందుగా మాసాయిపేటలోని సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దుకాణాల సముదాయాన్ని ప్రారంభించారు. అలాగే కొప్పులపల్లి గ్రామంలో మన ఊరు మన బడి క్రింద 64 లక్షలతో నిర్మించిన ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అ భివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని, పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, సర్పంచి మధుసూదన్‌రెడ్డి, గోపి, నర్సింలు, కాంగ్రెస్ నాయకులు వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, నర్సింహారెడ్డి, మల్లేశం, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ సిఐగా బాధ్యతలు తీసుకున్న సిఐ రంగకృష్ణ

**నర్సాపూర్, జనవరి 30, ప్రభాతవార్త:** నర్సాపూర్ నూతన సిఐగా రంగకృష్ణ బదిలీ పై నర్సాపూర్ వచ్చారు. ఈమేరకు మంగళవారం ఆయన చార్జ్ తీసుకొని బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సిఐ గా విధులు నిర్వహించిన షేక్ లాల్ మధార్ గత రెండు సంవత్సరాలు గా నర్సాపూర్ సిఐగా ప్రజలకు మంచి సేవలందిచారు. ఈ మేరకు ప్రభుత్వం సిఐ షేక్ లాల్ మదార్ ను బదిలీ చేస్తు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే సిఐ షేక్ లాల్ మధార్ బదిలీ పైవెళ్లగా ఆయన స్థానంలో గజ్వేల్ లో సిఐ గా విధులు నిర్వహించిన సిఐ రంగకృష్ణ ను నర్సాపూర్ సిఐ గా బదిలీ పై వచ్చారు . ఈ సందర్భంగా నూతన సిఐ రంగకృష్ణ నర్సాపూర్ సిఐగా చార్జ్ తీసుకొని బాధ్యతలను స్వీకరించారు.

# మెదక్ మున్సిపల్‌లో జరిగిన అభివృద్ధి ఏంటి ?

## -మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రశ్నించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త:** గత పదేళ్లలో జిల్లాకేంద్రమైన మెదక్ మున్సిపల్‌లో ఏం అభివృద్ధి జరిగిందంటూ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రశ్నించారు. మంగళవారం మున్సిపల్ సాధారణ సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు అభివృద్ధిపై అడిగిన ప్రశ్నలకు పదేళ్లనుంచి మాజీ ఎమ్మెల్యే ఏంచేశారని, అప్పుడు ఎందుకు నిలదీయలేదంటూ కౌన్సిల్ సభ్యులను ప్రశ్నించారు. పదేళ్లలో కనీసం వార్డుల్లో మురికి కాలువలు కూడా నిర్మించలేని నాయకులు అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో హడావుడిగా కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించిన కోట్ల రూపాయలు రిటన్‌వెళ్లిపోతున్నాయంటూ గతంలో మాజీ ఎమ్మెల్యే చేసిన ప్రకటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి నిజంగా నిధులు మంజూరు చేసివుంటే ఎక్కడ ఉన్నాయో చూపించాలన్నారు. కోట్ల రూపాయల నిధులు కాగితాలకే పరిమితమయ్యాయని, వాస్తవానికి ఒక్క రూపాయి మంజూరు కాలేదన్నారు. మంజూరు కాని నిధులు రిటన్ వెళ్లిపోతున్నాయంటూ తమపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. ఏడుపాయల జాతర నిర్వహించాలంటే ఒక రూపాయి నిధులు లేవని, వచ్చిన వాటిని కమీషన్లతో తీనేశారన్నారు. ఏడుపాయల అభివృద్ధికి 100 కోట్లు కేటాయించామని చెప్పడం అబద్ధమని, వాస్తవ రూపంలో ఒక రూపాయి కేటాయించలేదన్నారు. ఎన్నికల్లో పబ్బం గడుపుకునేందుకే కాగితాల్లో నిధులు మంజూరు చేశారని, పదేళ్లలో మెదక్ అభివృద్ధికి కృషి చేసిందేమి లేదన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించారని, వారికి రుణపడి ఉంటామన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ మెదక్ అభివృద్ధికి పాటుపడతామన్నారు. పట్టణంలో ప్రధాన సమస్యల పరిష్కారంతో పాటు కోతులు, కుక్కల బెడదను నివారించేందుకు తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు.



ఎమ్మెల్యే రోహిత్‌ను సన్మానిస్తున్న కౌన్సిల్ సభ్యులు

**ఎమ్మెల్యేను సన్మానించిన కౌన్సిల్...**

మెదక్ శాసనసభ సభ్యునిగా ఎన్నికైన మైనంపల్లి రోహిత్‌రావు మొదటిసారి కౌన్సిల్ సమావేశానికి హాజరుకావడంతో మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు, కమీషనర్, అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యేను శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పిన్న వయసులో ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయా వార్డుల్లో నెలకొన్నసమస్యలను ఎమ్మెల్యేకు వివరించి రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కమీషనర్ జానకిరామ్ సాగర్, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఆర్డీవో పాండు

## 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఆర్డీవో

**జోగిపేట, జనవరి 30, ప్రభాతవార్త:** విద్యార్థులు పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని అందోలు ఆర్డీవో పాండు అన్నారు. మంగళవారం అందోలులోని బాలికల గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనంతోపాట కిచెన్, డైనింగ్ హాలు తదితరాలు పరిశీలించారు. పలు విషయాలపై విద్యార్థులతో చర్చించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని, దానిని సాధించేందుకు తగిన విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి అందోలు తహశీల్దారు ఆంటోని, జోగిపేట సిఐ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ కనకరాజు, సూపరింటెండెంట్ గంగాధర్ ఉన్నారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, జనవరి 30 ప్రభాతవార్త:** అన్ని అవయవాలు పనిచేసినపుడే మానవులు ఆరోగ్యవంతులుగా ఉంటారని ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్‌లోని స్వర్గీయ కిష్టారెడ్డి గృహం పక్కనగల మైదానంలో పికెఆర్ ట్రస్టు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండే, కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంత ప్రజల కోసం ఉచిత వైద్య సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో బిపి, షుగర్ ఈసీజీ, 2డీ, ఏకో, కంటి తదితర వాటికి శ్రీశ్రీ హోలిస్టిక్ ఆసుపత్రి హైదరాబాద్ డాక్టర్లు పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

**వికలాంగులకు వీల్‌చైర్లు పంపిణీ**

పికెఆర్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మేగాహెల్త్ క్యాంపులో వికలాంగులకు నారాయణఖేడ్ మండలం పోతన్‌పల్లి, మధ్వార్ గ్రామంలోని వికలాంగులకు ఎమ్మెల్యే సతీమణి అనుపమరెడ్డి వీల్‌చైర్లు పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజీ అనంత కిషన్, వాసవీ క్లబ్ మాజీ గవర్నర్ జూకంటి లక్ష్మిగుప్తా సౌజన్యంతో వికలాంగులకు వీల్‌చైర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిబిర నిర్వాహకులు కె.చిరంజీవి, పి.చంద్రశేఖర్‌రెడ్డి డీసీసీ ప్రధానకార్యదర్శి, పి.సుధాకర్‌రెడ్డి మాజీ ఎంపీటీసీ, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు, కె.భోజిరెడ్డి, ఆనంద్‌స్వరూప్‌శెట్కార్, దారం శంకర్‌సేట్, వివేకానంద, డాక్టర్లు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరణ



జాతీయ సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రోహిత్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 23, 24వ తేదీల్లో రాజ్యం, సంక్షేమ విధానాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సెమినార్ బ్రోచర్‌ను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల బృందంతో ఆయన మాట్లాడుతూ జాతీయ సెమినార్ నిర్వహణ కళాశాలతో పాటు మెదక్ పట్టణానికి ఎంతో గర్వకారణమన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ దక్షిణ ప్రాంతీయ కేంద్రం (ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్సీ) ఉస్మానియా విశ్వ విద్యాలయ హైదరాబాద్ ఆర్థిక సౌజన్యంతో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్, సెమినార్ డైరెక్టర్ డా.కె. హుస్సేన్ తెలిపారు. ఈ రెండు రోజుల జాతీయ సెమినార్‌కు నిర్వహణ కార్యదర్శిగా కె.రాజాగౌడ్ మాట్లాడుతూ దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల రూపకల్పన, స్వభావం, లక్ష్యాలు, లబ్ధిదారుల ఎంపిక, సవాళ్లు, అమలు మొదలగు అంశాల ఇతివృత్తంగా తీసుకొని ఈ సెమినార్‌లో చర్చించి వాటి సారాంశాన్ని సంబంధిత శాఖలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్ నిర్వహణకు అనేక కమిటీలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉపన్యాసకులు డా. సుధాకర్, గణపతి, డా. శరత్‌రెడ్డి, డా. తిరుమల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## మాదిగలను మోసం చేసిన బిజెపి ప్రభుత్వం

### టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తానగారి కృష్ణ

**కొల్చారం, జనవరి 30 ప్రభాతవార్త:** బీజేపీ ప్రభుత్వం మాదిగలను నమ్మించి మోసం చేసిందని, అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఆ మాట ఎత్తడం లేదని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తానగారి కృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోతే తెలంగాణలో బీజేపీకి ఒక సీటు కూడా రాకుండా పాతర పెడతామని అన్నారు.

## విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

జహీరాబాద్ (కోహీర్), జనవరి 30, ప్రభాతవార్త: కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు మంగళవారం ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీలను అందచేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి అంజయ్య విద్యుత్ శాఖలో ఏఈగా సేవలు అందించి పదవీ విరమణ పొంది సంగారెడ్డిలో శేష జీవితాన్ని గడుపుతున్నారు. అంజయ్య సహకారంతో విద్యార్థులకు డిక్షనరీలను పంపిణి చేశారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని అంజయ్య సూచించారు. కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన వెంకటేశ్వర్లు, విప్లవరెడ్డి, సుదర్శన్ బండారి, రాబర్ట్ లింకన్, ఉపాధ్యాయులు శివకుమార్, ఎం మహేశ్వర్, బి జయ రాజు, డి.రవీందర్, కే.భార్గవి, మమత, ఆహ్మద్ హసీహుద్దీన్, వికార్, శ్రీనివాస్, డాక్టరన వసంత రాజు, ఎండి భద్రుద్దీన్, బి లలిత, విజయలక్ష్మి, కల్పన, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

**జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** మండల లీగల్‌సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం అల్గోల్ గ్రామంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన న్యాయమూర్తి సూరి కృష్ణ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉంటే సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఫోక్స్, సమాచారహక్కు, బాల్య వివాహాల నిరోధక, బాల కార్మిక, జువైనెల్ యాక్ట్ తదితర చట్టాలపై విద్యార్థులు అవగాహన పొందలన్నారు. బాల్య వివాహాలు, బాలకార్మికులు తమ దృష్టికి వస్తే తహసీల్దార్ లేదా పోలీసుఅధికారులకు సమాచారంఇవ్వాలని, లేకుంటే 1098కు కాల్ చేయా లన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సోలో మాన్, సంతోష్‌కుమార్, మానిక్‌పాటిల్, గురురాజ్ కులకర్ణి, పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జే రాములు, కేఎస్ జమీల్, కాళాశాల కో-ఆర్డినేటర్ డి నాగార్జున, ఎన్‌డిఏ ఇంచార్జి ఇబ్రహీం, డిప్యూటీ వార్డెన్ సమీయుద్దీన్, డిఈఓ ఇర్ఫాన్, పీఈటి, పిడి, కాజీమ్, మజీద్, స్టాఫ్ నర్స్ సోలేమాన్, ఇమ్రాన్, పీసీఈ ఫయాజ్, ఓఎస్ మునజ్జీర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీవాణి, అధ్యాపకులు, సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారలీగల్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న న్యాయమూర్తి సూరి కృష్ణ



జహీరాబాద్‌లో గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## క్యాంప్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి వేడుకలు

### -నివాళులర్పించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతి నిర్మాణానికి మహాత్మాగాంధీ చేసిన సేవలను ఎమ్మెల్యే మాణిక్‌రావు కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, యువనాయకులు మిథున్‌రాజ్, మాజీ కౌన్సిలర్ మోతిరామ్, రాములు నేత, అబ్దుల్లా, యూనిస్, జాంగీర్, బండి మోహన్, ఖాపూర్ సర్పంచ్, టిఆర్ఎస్‌వ ఇంచార్జి రాకేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హీరు రాథోడ్, నాయకులు తులసీదాస్‌గుప్తా, వెంకట్‌గుప్తా, రామ్‌శెట్టి, సలీం, అక్రమ్, వీర్‌శెట్టి, జాకీర్, రత్నం, మాణిక్యం, మోహన్, టేకుమట్ల గణేష్, కే చంద్రయ్య పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**



గాంధీజికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

**జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయంలో ఏర్పాటుచేసిన గాంధీ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ డి.సుభాష్‌రావు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీకౌన్సిలర్ కండెం నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఆరూర్‌లో...**



ఆరూర్‌లో గాంధీ వర్ధంతిని జరుపుకుంటున్న సర్పంచ్ మధు

**సదాశివపేట, జనవరి 30, ప్రభాతవార్త:** మండలంలోని ఆరూర్‌లో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని సర్పంచ్ మధు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యువత గాంధీజీ అడుగుజాడల్లో పయనించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ మదు పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లికార్జున్, ప్రసాద్, నవీన్, విఠల్, అనంతి తదితరులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో...**



మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం బాధ్యులు

**జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం గాంధీజి వర్ధంతిని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజగోపాల్ ఆధ్వర్యంలో నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

**భారతీనగర్ డివిజన్‌లో...**



గాంధీజీకి నివాళులర్పిస్తున్న కార్పొరేటరన సింధు ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 30, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్‌పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీవద్ద జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గాంధీజీ విగ్రహానికి కార్పొరేటర్ వి సింధూఆదర్శ్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మ్యాక్ సొసైటీ కాలనీ డైరెక్టరు, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**శ్రీనివాస నగర్ కాలనీలో...**

**రామచంద్రాపురం, జనవరి 30, ప్రభాతవార్త:** అహింసా, సత్యాగ్రహాలే ఆయుధంగా అఖండ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్రాలు వచ్చేలా చేసిన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతివేడుకలను మంగళవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో సండే మార్కెట్ బాలవిహార్ పార్క్‌వద్ద గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజి విగ్రహానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, ఎఎంసి డైరెక్టర్ ఐలా పురం ఐలేష్, సర్కిల్ అధ్యక్షులు పరమేష్, మహేందర్‌రెడ్డి, ఎల్వర్తి మల్లేష్, నయీమ్, బల్ల నర్సింగ్, గడ్డం కుమార్, కవలి శ్రీరాములు, బుల్లా అశోక్, రాగం యాదయ్య, రాములు యాదవ్, నందరెడ్డి, భూషణం, బైకాన్ నవీన్, చాకలి నర్సింహా, పుర్ర సురేందర్, విజయలక్ష్మి, అశ్విని, నాయుడు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్